





WWW.VIJAYAKERATAM.COM RNI: APTEL/2010/34724

# విజయ కెరటం

తెలుగు దినపత్రిక

నిజం మా ధ్యేయం - ప్రజలే మా లక్ష్యం

VIJAYA KERATAM TELUGU DAILY








ఆగస్టు 26 బుధవారం 2026 | సంపుటి : 18 | సంచిక : 202 | పేజీలు : 4 | వెల రూ. 2.00/- | ఎడిటర్ : యం.డి.మక్సూద్ అహ్మద్

WEDNESDAY AUGUST 26 2026 | VOL:18 | ISSUE: 202 | PAGES:4 | Rs. 2:00 | EDITOR:MD. MaKsood Ahmed


## ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ కాంస్య విజేతలకు సీఎం అభినందనలు



ఇటీవల జరిగిన ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ మహిళల డబుల్స్ విభాగంలో కాంస్య పతకం సాధించిన బ్యాడ్మింటన్ జోడీ పుల్లెల గాయత్రి గోపీచంద్ – త్రిసా జాలీలను ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు అభినందించారు. ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ తో కలిసి వారు ముఖ్యమంత్రి గారిని జూబ్లీహిల్స్ నివాసంలో కలిశారు. ఈ కార్యక్రమంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీవీ లక్ష్మి ఉన్నారు.

## ప్రభుత్వం తప్పు చేస్తే.. ప్రజలు ఎందుకు శిక్ష అనుభవించాలి?: హరీశ్ రావు

**22ఏ బాధితుల సమావేశానికి హాజరైన హరీశ్ రావు**

**లక్షలాది మందికి కంటిమీద కునుకు లేకుండా చేశారని మండిపాటు**

**పొంగులేటి అత్యాశ ఆయన దుఃఖానికి కారణమవుతుందని వ్యాఖ్య**



మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లక్ష్యంగా బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు

(మిగతా 4వ పేజీలో..)

# సెప్టెంబర్ 7 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు..

# ఎన్నికల వయసు తగ్గింపుపై కీలక తీర్మానం!

**ఎన్నికల్లో పోటీ వయసు 21 ఏళ్లకు తగ్గించాలని తీర్మానం చేసే అవకాశం**

**తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపనున్న రేవంత్ ప్రభుత్వం**

**నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని శాసనసభ్యులకు సూచన**



తెలంగాణ శాసనసభ సమావేశాలు సెప్టెంబర్ 7వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. సచివాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని శాసనసభ్యులకు వెల్లడించారు. అయితే, ఈ సమావేశాలు ఎన్ని రోజుల పాటు కొనసాగుతాయి, సభా అజెండా ఏమిటన్న అంశాలపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. ఈ సమావేశాల్లో ప్రభుత్వం ఒక కీలక తీర్మానాన్ని ఆమోదించే అవకాశం ఉంది. లోక్‌సభ, శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల కనీస వయసును 25 ఏళ్ల నుంచి 21 ఏళ్లకు తగ్గించాలని కోరుతూ సభలో తీర్మానం చేయనున్నారు. అనంతరం దీనిని కేంద్ర ప్రభుత్వానికి పంపి, పార్లమెంటులో సంబంధిత బిల్లును ప్రవేశపెట్టాలని కోరనున్నారు. చట్టసభల్లో యువతకు మరింత ప్రాతినిధ్యం కల్పించాలనే ఉద్దేశంతోనే ఈ మార్పును ప్రతిపాదిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలోనే పేర్కొన్నారు. నియోజకవర్గాల అభివృద్ధి పనులపై కూడా ముఖ్యమంత్రి ఈ సమావేశంలో సమీక్ష జరిపారు. పెండింగులో ఉన్న

(మిగతా 2వ పేజీలో..)

## నల్గొండ జిల్లా కారాగారంలో హైదరాబాద్ రేంజ్ డీఐజీ డా. దుద్దిళ్ల శ్రీనివాస్ తనిఖీ

**నల్లగొండ ఆగస్టు 25 విజయ కెరటం ప్రతినిధి**

నల్గొండ జిల్లా కారాగారాన్ని సాధారణ తనిఖీలలో భాగంగా హైదరాబాద్ రేంజ్ డీఐజీ డాక్టర్ దుద్దిళ్ల శ్రీనివాస్ సందర్శించి, కారాగారంలో ఖైదీలకు అందుతున్న సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు, సంక్షేమ కార్యక్రమాలను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా డీఐజీ కి కారాగారం పర్యవేక్షణ అధికారి కూన ఆనందరావు మరియు జిల్లా ఉప కారాగారాల పర్యవేక్షణ అధికారి శోభన్ బాబు పుష్పగుచ్ఛం అందజేసి సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం పోలీసు సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. తనిఖీలో భాగంగా డీఐజీ ఖైదీలకు అందుతున్న ఆహారం, వైద్య సదుపాయాలు, పారిశుద్ధ్యం,



(మిగతా 2వ పేజీలో..)

## పచ్చదనం పెంపుతోనే పర్యావరణ పరిరక్షణ

- **ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణం అందించాలి: మంత్రి కొండా సురేఖ**

**వరంగల్, విజయ కెరటం ఆగస్టు 25:**

రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మంగళవారం ఖిలా వరంగల్ పరిధిలోని రంగశాయిపేట ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ప్రత్యేక



(మిగతా 2వ పేజీలో..)

## తెలంగాణలో విస్తారంగా వర్షాలు.. నిండుతున్న ప్రాజెక్టులు

**జలకళను సంతరించుకుంటున్న పలు ప్రాజెక్టులు**

**వరద నీటితో సింగరేణి గనుల్లో నిలిచిన బొగ్గు ఉత్పత్తి**

**రాష్ట్రంలో మరో నాలుగు రోజుల పాటు వర్షాలు**

**మెదక్ జిల్లాలో అత్యధికంగా 11 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు**

అల్పపీడన ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా గత రెండు రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలతో వాగులు, వంకలు పొంగిపొర్లుతుండగా, పలు ప్రాజెక్టులకు జలకళ వచ్చింది. ఎండిపోతున్న పంటలకు జీవం పోసిన ఈ వర్షాలు రైతుల్లో ఆనందాన్ని నింపుతున్నాయి.

(మిగతా 2వ పేజీలో..)



## పత్తి కొనుగోలు రైతులకు కొనుగోలు లో ఎలాంటి ఆటకం కలగదు కలెక్టర్



**నల్లగొండ ఆగస్టు 25 విజయ కెరటం ప్రతినిధి**

ఈ సంవత్సరం పత్తి కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం తన చాంబర్లో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారులు, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులతో 2026- 27 సంవత్సరం పత్తి మద్దతు ధర, సేకరణ పై ముందస్తు సమావేశం నిర్వహించారు. ఈ సంవత్సరం ప్రభుత్వం పత్తి మద్దతు ధరను క్వింటాలుకు 8100/- నుండి 8867/- రూపాయలకు పెంచిందని, గత సంవత్సరంతో పోలిస్తే ఇది 557/- రూపాయలు అధికమని కలెక్టర్ తెలిపారు. ఈ సంవత్సరం ఎల్ నినో ప్రభావం వల్ల జిల్లాలో పత్తి సాగు విస్తీర్ణం 6% పెరిగిందని, రెండు లక్షల 40 వేల హెక్టార్లలో రైతులు పత్తి పండిస్తున్నారని, సుమారు 14 లక్షల క్వింటాళ్ల పత్తి మార్కెట్ కి

(మిగతా 2వ పేజీలో..)

## కాంగ్రెస్ క్రమశిక్షణా కమిటీ నివేదిక -- ఏం చెబుతోంది...!

**(విజయకేరటం,ప్రతినిధి- హైదరాబాద్)**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) క్రమశిక్షణా కమిటీ చైర్మన్, ఎంపీ మల్లు రవి, వైస్ చైర్మన్ శ్యామ్ మోహన్‌లు 2026 ఆగస్టు 25న మంత్రి కొండా సురేఖ, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నారెడ్డిపై సమగ్ర నివేదికను టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్‌కు అందజేశారు. ఈ నివేదికను రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌కు, అలాగే ఏఐసీసీ చీఫ్, జనరల్ సెక్రటరీకి కూడా పంపనున్నట్లు తెలిపారు.

నివేదికలో పొందుపరిచిన ప్రధాన అంశాలు:

**కొండా సురేఖ వ్యవహారం...**

కుమార్తె కొండా సుస్మిత పరకాల అసెంబ్లీ టికెట్ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,




(మిగతా 2వ పేజీలో..)

విజయకేరటం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# కాంగ్రెస్ లో గ్రూపు తగాదాలు... దీనికి సంకేతం.

తెలంగాణ కాంగ్రెస్‌లో మరోసారి అంతర్గత విభేదాలు తెరపైకి వచ్చాయి. మంత్రి కొండా సురేఖ, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నారెడ్డి వ్యవహారం పార్టీ క్రమశిక్షణకు పెను సవాలుగా మారింది. కుమార్తె కొండా సుస్మిత చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు, వాటిపై సురేఖ స్పందన, చిన్నారెడ్డి వ్యాఖ్యలు---ఇవన్నీ కలిసి పార్టీలో గ్రూపు తగాదాలను మళ్లీ బయటపెట్టాయి. క్రమశిక్షణా కమిటీ నివేదిక టీపీసీసీ అధ్యక్షుడికి అందడంతో వ్యవహారం కీలక మలుపు తిరిగింది. ఇప్పుడు అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుంది అనేది ఉత్కంఠగా మారింది.పార్టీలో వ్యక్తిగత, కుటుంబ ప్రయోజనాలు, నియోజకవర్గాలపై పట్టు కాపాడుకునే ప్రయత్నాలు బహిరంగంగా వ్యక్తమవుతున్నాయి. సుస్మిత పరకాల టికెట్ విషయంలో ముఖ్యమంత్రి, సిట్టింగ్ ఎమ్మెల్యేపై చేసిన వ్యాఖ్యలు పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించినట్లే అయింది. మంత్రిగా ఉన్న తల్లి వెంటనే ఖండించకపోవడం, కుట్ర ఆరోపణలు చేయడం పరిస్థితిని మరింత జటిలం చేశాయి. చిన్నారెడ్డి వనపర్తి లో చేసిన వ్యాఖ్యలు కూడా పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించే స్థాయిలో ఉన్నాయని క్రమశిక్షణ కమిటీ అభిప్రాయపడింది. ఇలాంటి సంఘటనలు కేవలం వ్యక్తిగత వివాదాలు కావు. ఇవి పార్టీ ఐక్యతను దెబ్బతీసి, ప్రభుత్వ పనితీరుపై ప్రజల విశ్వాసాన్ని క్షీణింపజేస్తాయి. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటిన తర్వాత కూడా గ్రూపిజం తగ్గడం లేదు. కాంగ్రెస్ లో ప్రజాస్వామ్యం ఎక్కువ కాబట్టి గ్రూపు తగాదాలు సహజం అనే అభిప్రాయం జనం లో ఉంది. గతం లోనూ కాంగ్రెస్ లోని గ్రూపు తగాదాలు ఆ పార్టీ ని ఓటమి పాల్జేశాయి. మంత్రులు, సీనియర్ నేతలు బహిరంగంగా విమర్శలు చేయడం, కుటుంబ సభ్యుల ద్వారా ఒత్తిడి తీసుకురావడం పార్టీని బలహీన పర్చేల మారాయి. క్రమశిక్షణ లేని పార్టీ ప్రజలకు ఆదర్శం కాదు. ప్రతిపక్షాలు ఈ అంతర్గత పోరులను సద్వినియోగం చేసుకుని ప్రభుత్వాన్ని దెబ్బతీస్తాయి అవకాశం లేకపోలేదు. పార్టీ అధిష్ఠానం ఇప్పుడు స్పష్టమైన వైఖరి తీసుకోవాలి. క్రమశిక్షణా కమిటీ సిఫార్సులను ఆధారంగా చేసుకుని న్యాయమైన, నిష్పక్షపాత నిర్ణయం తీసుకోవాలి. పదవులు, కుటుంబ ప్రయోజనాలు పార్టీ ప్రయోజనాలకు లోబడి ఉండాలి. ఎవరైనా పార్టీ లైన్ దాటితే, వారి స్థాయి ఏదైనా చర్యలు తప్పవనేసంకేతాలివ్వాలి. అదే సమయంలో, సామాజిక న్యాయం, ప్రాతినిధ్యం వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. కేవలం ఒత్తిడి లేదా వర్గాల ఆధారంగా నిర్ణయాలు తీసుకుంటే పార్టీ బహీనపడే ప్రమాదం ఉంది. ప్రజలు ప్రభుత్వం నుంచి పాలన, అభివృద్ధి, సంక్షేమం ఆశిస్తున్నారు. గ్రూపు తగాదాలు, టికెట్ రాజకీయాలు, వ్యక్తిగత వివాదాలు వీటికి ఆటంకం. కాంగ్రెస్ నాయకత్వం ఈ విషయాన్ని గంభీరంగా తీసుకుని, పార్టీని ఒక తాటి మీదకు తీసుకురావాలి. లేకపోతే అంతర్గత విభేదాలు పార్టీని బలహీనపరిచి, ప్రజా విశ్వాసాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది. క్రమశిక్షణ, ఐక్యత, బాధ్యత---ఇవే పార్టీని, ప్రభుత్వాన్ని నిలబెట్టే మూలస్తంభాలు.

– సమీ, సీనియర్ జర్నలిస్ట్.

# పత్తి కొనుగోలు రైతులకు కొనుగోలు లో ఎలాంటి ఆటకం కలగదు కలెక్టర్

మొదటి పేజీ తరువాయి)

వచ్చే అవకాశం ఉన్నట్లు కలెక్టర్ వెల్లడించారు. పత్తి కొనుగోలుకు గాను జిల్లాలో 31 జిన్నింగ్ మిల్లులు ఉన్నాయని, అక్టోబర్ లో పత్తి కొనుగోళ్లు ప్రారంభమయ్యే అవకాశం ఉందని కలెక్టర్ వెల్లడించారు. పత్తి సేకరణలో గత సంవత్సరం ఏర్పడిన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఈ సంవత్సరం రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, పత్తికి మద్దతు ధర పొందేందుకు వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా రైతులకు విస్తృత ప్రచారం కల్పించాలని, ముందుగా క్రాప్ బుకింగ్ సమయంలోనే జాగ్రత్తలు తీసుకోవాలని, పత్తి పంట క్రాప్ బుకింగ్ ముందుగా పూర్తి చేయాలని, పత్తిని పండించిన రైతు పత్తిని అమ్ముకునేందుకు స్లాట్ ఎలా బుక్ చేసుకోవాలో ముందు నుండే అవగాహన కల్పించాలని, జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్ ను ఆదేశించారు. ప్రభుత్వం పత్తికి ప్రకటించిన మద్దతు ధర 8867/-రూపాయలు పొందేందుకు వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ అధికారులు, ఇతర అధికారులు పెద్ద ఎత్తున రైతులకు అవగాహన కల్పించాలని, ముఖ్యంగా తేమశాతం 8 నుండి 12 మధ్యలో ఉండాలని, అలాగే ఎలాంటి దుమ్ము లేకుండా కొనుగోలు కేంద్రాలకు పత్తిని తీసుకువచ్చే విధంగా అవగాహన కల్పించాలని, కపస్ కిసాన్ యాప్ ద్వారా మాత్రమే పత్తి కొనుగోలుకు అవకాశం ఉందని, 8 రోజుల ముందు స్లాట్ బుక్ చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్న విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని, అయితే ప్రైవేటు జిన్నింగ్ మిల్లులు ద్వారా పత్తి కొనుగోలు చేస్తే మద్దతు ధరను మించి కొనుగోలు చేసే విధంగా చూడాలని కలెక్టర్ కోరారు. పత్తి కొనుగోలులో రైతులను ఎట్టి పరిస్థితులలో వ్యాపారులు మోసం చేయకూడదని, నాణ్యత ప్రమాణాలు ఉన్నప్పటికీ లేనట్లుగా చూపించి ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని, పత్తి కొనుగోళ్ల సమయంలో ఎన్ఫోర్స్మెంట్ సిబ్బందిని కూడా నియమిస్తామని, సిసిఐ తో పాటు, మార్కెటింగ్ ఇతర అధికారులు పత్తి రైతుల పట్ల సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని కలెక్టర్ కోరారు. గత సంవత్సరం జిల్లాలోని జిన్నింగ్ మిల్లులకు కాకుండా వరంగల్, జనగాం జిన్నింగ్ మిల్లులకు ఎక్కువగా పత్తిని కేటాయించడం వల్ల జిల్లా రైతులు ట్రాన్స్పోర్ట్ చార్జీలు ఎక్కువగా భరించాల్సి వచ్చిందని, జినింగ్ మిల్లుల అధ్యక్ష, కార్యదర్శులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, ఈ సంవత్సరం ముందుగా జిల్లాలో ఉన్న జిన్నింగ్ మిల్లులకు పత్తిని కేటాయించిన తర్వాతే ఇతర జిల్లాల కేటాయించేలా ప్రభుత్వానికి ప్రతిపాదించాలని సమావేశం తీర్మానించింది. దేవరకొండ, నకిరేకల్, మునుగోడు తదితర ప్రాంతాల నుండి పత్తి ఎక్కువగా వస్తున్నందున ప్రత్తి కొనుగోళ్ల సమయంలో ఏలాంటి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ,త్వరగా ప్రత్తిని కొనుగోలు చేసే విధంగా అవసరమైన సహకారం అందించాలని అడిషనల్ ఎస్పీ రమేష్ తో కలెక్టర్ కోరారు. మిల్లుల వద్ద ఎక్కడ ఎలాంటి ఇబ్బంది కలగకుండా త్వరగా కొనుగోలు చేసే విధంగా పత్తి నాణ్యత ప్రమాణాలపై పతి రైతులకు అవగాహన కల్పించాలని, అలాగే పత్తి అమ్మిన రైతులకు సకాలంలో చెల్లింపులు చేసేలా ఎఫ్ సి ఐ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పత్తి బేళ్ళ తేమశాతం ఎలా తెలుసుకోవాలో రైతులకు అవగాహన కల్పించాలని, ప్రతి జిన్నింగ్ మిల్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, పత్తి నాణ్యత ప్రమాణాలు, స్లాట్ బుకింగ్ ,తదితర అంశాలపై స్థానిక మీడియా ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ సూచించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,సి సి ఐ అసిస్టెంట్ మేనేజర్ దిలీప్ అగర్వాల్, మార్కెటింగ్ ఎడి ఛాయాదేవి, పత్తి కొనుగోలు కేంద్రాల ఇన్చార్జీలు, పత్తి మార్కెట్ సెక్రటరీలు, సంబంధిత శాఖల అధికారులు, జిన్నింగ్ మిల్లుల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, జనరల్ సెక్రెటరీ శ్రీధర్ రెడ్డి, పత్తి మిల్లుల ఓనర్లు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# కాంగ్రెస్ క్రమశిక్షణా కమిటీ నివేదిక -- ఏం చెబుతోంది...!

మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలు అనుచితం, పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘనగా పరిగణించారు. మంత్రిగా ఉంటూ కుమార్తె వ్యాఖ్యలను వెంటనే ఖండించాల్సింది. అలా చేయకపోవడం, బదులుగా తనపై కుట్ర జరుగుతోందని ఆరోపించడం పరిస్థితిని మరింత జటిలం చేసిందని కమిటీ అభిప్రాయపడింది. గతంలో హెచ్చరికలు చేసినా ఆమె వైఖరిలో లిమార్పు రాలేదు. మీడియా కథనాలు, వీడియోలు, ఆమె సమర్పించిన వివరణ లేఖ, గత సంఘటనలను పరిశీలించారు. సిఫార్సులి: మంత్రి పదవి నుంచి తొలగించాలని / కఠిన చర్యలు తీసుకోవాలని సూచించినట్లు సమాచారం.

**చిన్నారెడ్డి వ్యవహారం...**

వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డిపై, పార్టీ టికెట్ల విషయంలో చేసిన వ్యాఖ్యలు పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించాయని పరిగణించారు.

గతంలో క్రమశిక్షణా కమిటీ చైర్మన్‌గా పనిచేసిన సీనియర్ నాయకుడిగా మరింత బాధ్యతగా ఉండాల్సింది.పార్టీపై విమర్శలు చేయలేదని, కార్యకర్తల ఆవేదనను మాత్రమే చెప్పానని ఆయన ఇచ్చిన వివరణ సంతృప్తికరంగా లేదని అభిప్రాయం.సిఫార్సులి: చర్యలు తీసుకోవాలని,ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవి నుంచి తొలగించాలని సూచించినట్లు తెలుస్తోంది.కమిటీ షోకాజ్ నోటీసులు, వివరణలు, ఎలక్ట్రానిక్/ప్రింట్ మీడియా రిపోర్టులు, గత ఘటనలను క్షుణ్ణంగా పరిశీలించింది. “నివేదిక వివరాలు బహిరంగంగా చెప్పడం వల్ల నాకే నోటీసు రావచ్చు.. హైకమాండ్ ఆదేశాల మేరకు చర్యలు ఉంటాయని మల్లు రవి అన్నారు. వ్యక్తుల కంటే పార్టీ ముఖ్యం అని క్రమశిక్షణే పార్టీ ప్రతిష్ట అని స్పష్టం చేశారు.చర్యలు తీసుకోవడం ద్వారా నాయకులు, కార్యకర్తలకు స్పష్టమైన సందేశం ఇవ్వాలని ఉద్దేశం.

# పత్తి కొనుగోలు రైతులకు కొనుగోలు లో ఎలాంటి ఆటకం కలగదు కలెక్టర్

మొదటి పేజీ తరువాయి)

సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని ఆయన ఎమ్మెల్యేలను ఆదేశించారు. భూసేకరణ లో జాప్యం జరిగితే ప్రాజెక్టుల నిర్మాణం నిలిచిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. భూసేకరణ, పునరావాసం, అటవీ శాఖ అనుమతులకు అవసరమైన నిధులను ప్రభుత్వం మంజూరు చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ప్రతి ఎమ్మెల్యే తమ నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## తెలంగాణలో విస్తారంగా వర్షాలు.. నిండుతున్న ప్రాజెక్టులు

మరోవైపు, భారీ వర్షాల కారణంగా సింగరేణి గనుల్లో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. గడిచిన 24 గంటల్లో మెదక్ జిల్లా పెద్దశంకరంపేటలో అత్యధికంగా 11 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. సంగారెడ్డి, వికారాబాద్, కామారెడ్డి, నారాయణపేట, మహబూబ్ నగర్ జిల్లాల్లోనూ పలుచోట్ల భారీ వర్షాలు కురిశాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనూ వర్ష ప్రభావం ఎక్కువగా ఉంది. ఈ వర్షాలతో గోదావరి బేసిన్‌లోని ప్రాజెక్టులు నిండుతున్నాయి. నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి మట్టానికి (1,405 అడుగులు) చేరువ కాగా, ప్రస్తుతం నీటిమట్టం 1,401 అడుగులకు చేరింది. శ్రీరామ్ సాగర్ జలాశయంలో నీటిమట్టం 44 టీఎంసీలు దాటింది. కొత్తగూడెం జిల్లాలోని తాలిపేరు ప్రాజెక్టుకు భారీగా వరద వస్తుండటంతో 17 గేట్లు ఎత్తి 74,000 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజ్‌కు వరద పోటెత్తడంతో 85 గేట్లు ఎత్తి నీటిని కిందికి వదులుతున్నారు. మరోవైపు, భారీ వర్షాల కారణంగా ఇల్లందు, మణుగూరులోని సింగరేణి ఓపెన్ కాస్ట్ గనుల్లోకి వరద నీరు చేరడంతో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలిగింది. కాగా, రాష్ట్రంలో మరో నాలుగు రోజుల పాటు (ఆగస్టు 28 వరకు) తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ మేరకు 26 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

# పచ్చదనం పెంపుతోనే పర్యావరణ పరిరక్షణ

మొదటి పేజీ తరువాయి)

వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు. మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యతను కూడా ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు.వనమహోత్సవంలో భాగంగా విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపు, ప్రకృతి సంపదను కాపాడాల్సిన అవసరాన్ని వివరిస్తూ ఏర్పాటు చేసిన ప్రదర్శనలను మంత్రి కొండా సురేఖ పరిశీలించారు. విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డిఎఫ్ఓ నిఖిత బోగా ఐ.ఎఫ్.ఎస్, స్థానిక ప్రజాప్రతినిధులు, అటవీ శాఖ అధికారులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండ జిల్లా కారాగారంలో హైదరాబాద్ రేంజ్ డీఐజీ డా. దుద్దిళ్ల శ్రీనివాస్ తనిఖీ

మొదటి పేజీ తరువాయి)

భద్రతా చర్యలు, జైలు పరిసరాల నిర్వహణతో పాటు ఖైదీల సంక్షేమం మరియు పునరావాసానికి అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను పరిశీలించారు. ఖైదీలలో పరివర్తన తీసుకురావడానికి చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు. కారాగారం లో భద్రతా ప్రమాణాలను సమర్థవంతంగా అమలు చేస్తూ, ఖైదీల సంక్షేమానికి ప్రాధాన్య తనిస్తూ విధులు నిర్వహిస్తున్న పర్యవేక్షణ అధికారి కూన ఆనందరావు మరియు సిబ్బంది ని డీఐజీ అభినందించారు.ఈ కార్యక్రమంలో జైలర్లు బాలకృష్ణ, అచ్చయ్యతో పాటు కారాగార సిబ్బంది పాల్గొన్నారు.



# పెంచిన పని భారాలను తగ్గించాలి.

**ఉద్యోగ భద్రత కల్పించాలి.**

**నల్లగొండ ఆగస్టు 25 విజయ కెరటం ప్రతినిధి**

ఆర్టీసీ సమ్మె విరమణ సందర్భంగ ప్రభుత్వం అంగీకరించిన ఒప్పందాలను అమలు చేయాలని, సమ్మె విరమణ అనంతరం యాజమాన్యశీ అంగీకారించిన అంశాలను వెంటనే అమలు జరుపాలని ఎస్ డబ్ల్యూ ఎఫ్ నల్గొండ డిపో గౌరవాధ్యక్షులు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .మంగళవారం ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నల్లగొండ రీసన్ కార్యాలయం ముందు నిరాహార దీక్ష చేయడం జరిగింది ఈ దీక్షలను ప్రారంభించి అనంతరం సత్తయ్య మాట్లాడుతూ "కొండనాలక్కి మందేస్తే, ఉన్న నాలుక ఊడిందనే" సామెతలాగా వుంది నేటి ఆర్టీసి కార్మికుల పరిస్థితి అన్నారు.. సంపూర్ణ ఐక్యతతో సమ్మె చేసి, 7 సం॥రాల తర్వాత ప్రభుత్వ చొరవతో కార్మిక సంఘాలతో యాజమాన్యం చర్చలు నిర్వహించి, అంగీకరించిన అంశాలు కూడా అమలు చేయడంలో ఆలస్యం చేస్తు ఆటంకాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు.అంగీకరించిన అంశాలు అమలు చేయాలన్న డిమాండుతో ఎస్ డబ్ల్యూ ఎఫ్ చేసిన ఆందోళన వల్ల జాబ్ సెక్యూరిటీ కమిటీని నియమించడంతో పాటు బోర్డు మీటింగ్ కూడ నిర్వహించారు. అయినా అమలు ఆలస్యం అవుతున్నది. కాబట్టి అంగీకరించిన అంశాలు, అమలు చేయాలని, కార్మిక సంఘాలతో చర్చించి పెంచిన పని భారాలను తగ్గించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోరుతూ ఈ దీక్షలు చేపట్టామని అన్నారు.ఇడి కమిటీతో జూన్ 20న జరిగిన చర్చలలో పని భారాల తగ్గింపుపై కార్పొరేట్ స్థాయిలో చర్చించడం వల్ల ఫలితం తక్కువగా వుంటుందని, సర్వీసులు అమలు జరుగుతున్న డిపో రీజియన్ స్థాయిలో కార్మిక సంఘాలు , యాజమాన్యం చర్చలు జరపాలని ఎస్ డబ్ల్యూ ఎఫ్ నాయకత్వం ప్రతిపాదించగా ఇరు పక్షాలు అంగీకరించాయి. కానీ అంగీకరించిన దానికి భిన్నంగా అధికారులు వ్యవహరిస్తున్నారని అన్నారు. డిపోలలో డ్యూటీలను ఏకపక్షంగా అమలుకు ప్రయత్నిస్తున్నారు.2026 కార్మిక దినోత్సవం "మేడే" నాడు డిపో మేనేజరు దగ్గర నుండి పైన ఉండే మేనేజింగ్ డైరెక్టర్ వరకు యూనియన్లతో ఏ విధంగా వ్యవహరించాలి అనేది స్వయంగా ముఖ్యమంత్రి




నిర్దేశించినా ఫలితం లేదని ఆరోపించారు.హైదరాబాద్ సహా మొత్తం రాష్ట్రంలోని అన్ని డ్యూటీలను శాస్త్రీయ పద్ధతిలో రూటు సర్వే చేసి రన్నింగ్ టైమ్ ఫిక్స్ చేయాలని, పనిభారం తగ్గించాలని కోరినా, అనేక డిపోలు/రీజియన్లలో అనేక సర్వీసులను ఏకపక్షంగా మారుస్తున్నారు. కార్మిక సంఘాలతో అంగీకరించి తక్షణమే డిపో / రీజియన్ స్థాయిలలో కార్మిక సంఘాలతో చర్చించాలని, పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. 80 శాతం అలవెన్సులు పెంచాలని బెడ్ విన్నర్స్ కు పర్మినెంట్ చేయాలని, రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు .ఈ నిరాహార దీక్షలలో ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర కోశాధికారి కేఎస్ రెడ్డి రీజియన్ సహాయ కార్యదర్శి కే శ్యాంసుందర్ డిపో అధ్యక్షులు ఎం నరసింహయ్య మిర్యాలగూడ డిపో రాములు నల్లగొండ డిపో మాజీ కార్యదర్శి బోడ స్వామి సిహెచ్ రేవతి పెరుమాళ్ళ రాములు లక్ష్మీనారాయణ సిఐటియు పట్టణ కన్వీనర్ ఔటర్ రవీందర్ అద్దంకి నరసింహ గంజి రాజేష్, సుంకరబోయిన వెంకన్న కట్ట శంకరయ్య హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు

దీక్షలకు రిటైర్ ఉద్యోగ సంఘాల మద్దతు.

SWF ఆధ్వర్యంలో నల్లగొండ రీజియన్ కార్యాలయం ముందు చేస్తున్న దీక్షా శిబిరాన్ని ఆర్ టి సి రిటైడ్ ఉద్యోగులు సందర్శించి మద్దతు తెలిపారు. రిటైర్ ఉద్యోగు సంఘాల నేతలు ఏ యస్ నందం,సత్తార్, డి.ఎస్,చారి,రాములు తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ తరాల కోసం విస్తృతంగా మొక్కలు నాటాలి





**నల్లగొండ ఆగస్టు 25 విజయ కెరటం ప్రతినిధి**

భవిష్యత్ తరాలకు పచ్చని, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ విస్తృతంగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని నల్గొండ నగరపాలక సంస్థ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి, అది పెద్ద వృక్షంగా ఎదిగే వరకు సంరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు.మంగళవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులో గల పాలిటెక్నిక్ కళాశాలలో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు.పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ఖాళీ ప్రదేశాలు తదితర ప్రాంతాల్లో విస్తృతంగా మొక్కలు నాటి నగరంలో పచ్చదనాన్ని పెంచాలని ఆమె అన్నారు. వృక్షాలు ప్రాణవాయువును అందించడంతో పాటు వాతావరణ సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. వర్షపాతం పెరగడం, భూగర్భ జలాల పరిరక్షణ, నేలకోతను అరికట్టడం వంటి అనేక ప్రయోజనాలు చెట్ల వల్ల కలుగుతాయని పేర్కొన్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని మేయర్ సూచించారు.నల్గొండ నగరాన్ని అభివృద్ధి చేయడంతో పాటు పచ్చదనం, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ నగరాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు నగరపాలక సంస్థ కృషి చేస్తోందని మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అష్రఫ్ అలీ మహమ్మద్ , మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి , 14వ డివిజన్ కార్పొరేటర్ బొజ్జ శంకర్ , 16వ డివిజన్ కార్పొరేటర్ పెరిక స్వాతి , నల్గొండ నగరపాలక సంస్థ కమిషనర్ బి. వంశీకృష్ణ , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ,పి. అశోక్ కుమార్, అసిస్టెంట్ ఇంజనీర్ వి. దిలీప్ భార్గవ, అసీం బాబా, శానిటరీ సూపర్‌వైజర్ గడ్డం శ్రీనివాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రదీప్ రెడ్డి, హరితహారం సిబ్బంది, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# నల్గొండ జిల్లా గౌడ సంఘం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**నల్గొండ, ఆగస్టు 25: విజయ కెరటం ప్రతినిధి**

తెలంగాణ గౌడ సంఘం నల్గొండ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్డులో గల జీఎల్ గార్డెన్‌లో జిల్లా గౌడ సంఘం సర్వసభ్య సమావేశం జిల్లా అధ్యక్షుడు శ్రీ నకరికంటి కాశయ్య గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ పల్లె లక్ష్మణ్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరుకాగా, రాష్ట్ర కోశాధికారి రవి గౌడ్ తో పాటు ఇతర రాష్ట్ర బాధ్యులు పాల్గొన్నారు. జిల్లాలోని వివిధ మండలాల కార్యవర్గ సభ్యులు, గౌడ సంఘం నాయకులు, సభ్యులు కలిపి సుమారు 300 మంది వరకు సమావేశానికి హాజరయ్యారు.సమావేశంలో నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా నకరికంటి కాశయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శిగా పుల్లెంల శ్రీనివాస్ గౌడ్, గౌరవ అధ్యక్షుడిగా పొన్నం లక్ష్మయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన కమిటీ సభ్యులకు తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్ గౌడ్ చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. నూతన కమిటీ గౌడ సంఘం అభివృద్ధికి, గౌడ కులస్తుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పుల్లెంల అచ్చాలు గౌడ్ వడ్డే పల్లి గోపాల్ గౌడ్, ఆకునూరి నారాయణ గౌడ్, కొన్నే శంకర్ గౌడ్, సైదులు గౌడ్ జేరి పోతుల శంకర్ గౌడ్ ఇతగోని వేంకటేశ్వర్లు సుర్గి యాదగిరి కొప్పు కృష్ణ వేముల నర్సింహ సతయ ఎ సైదులు స్త్ర కృష్ణ లాలయ్య బండారి గోవర్దన్ యరుకలి శంకర్ గౌడ్ పేరు పలువురు గౌడ సంఘం పెద్దలు, నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.



## రాజు కుటుంబానికి బీఆర్ఎస్ కార్యకర్తలు అండగా నిలవాలి: మాజీ ఎమ్మెల్యే

**నల్లగొండ ఆగస్టు 25 విజయ కెరటం ప్రతినిధి**



నల్గొండ: మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి గారి పుట్టినరోజు సందర్భంగా బీఆర్ఎస్ కార్యకర్తలు అభిమానంతో ఫ్లెక్సీ ఏర్పాటు చేస్తుండగా ప్రమాదవశాత్తు మృతి చెందిన కేసాని రాజశేఖర్ రెడ్డి మృతికి సంతాపంగా తన పుట్టినరోజు వేడుకలను రద్దు చేసుకుంటున్నట్లు మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా రావుల శ్రీనివాస్ రెడ్డి స్థానిక 34వ డివిజన్‌లోని వీటి కాలనీలో ఉన్న పంచముఖ హనుమాన్ దేవాలయంలో కంచర్ల భూపాల్ రెడ్డి గారి పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేసాని రాజశేఖర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి, రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ సందర్భంగా రావుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, కేసాని రాజశేఖర్ రెడ్డి కుటుంబానికి బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ తమకు సాధ్యమైనంత మేరకు కుటుంబానికి అండగా నిలవాలని, మనం చేసే చిన్న సహాయం కూడా ఆ కుటుంబానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాపోలు వెంకటేశ్వర్లు, శ్రీపాద కృష్ణమాచారి, నాగులపల్లి శ్యాంసుందర్ నిరసన మెట్ల నాగార్జున, కంకణాల వెంకట్ రెడ్డి రాజుపేట అంజయ్య రమేషు యాదగిరి నరసింహ, అవినాష్ కుమార్ సురేష్ రెడ్డి బండ మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవం కింద ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి కలెక్టర్

**నల్లగొండ ఆగస్టు 25 విజయ కెరటం ప్రతినిధి**



వన మహోత్సవంలో భాగంగా మంగళవారం నల్గొండ జిల్లా, నల్గొండ మండలం, గుండ్లపల్లి గ్రామంలో రహదారికిరువైపులా 800 మొక్కలు నాటగా, ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మొక్కలు నాటారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వనమహోత్సవం కింద జిల్లాలో ఈ సంవత్సరం 57 లక్షల 70000 మొక్కలు నాటేందుకు లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని, ఇప్పటివరకు దాదాపు 60 శాతం మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేశామని,తక్కిన లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మంగళవారం వనమహోత్సవం కింద రాష్ట్రవ్యాప్తంగా సామూహికంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ,ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలు, మండలాలు, గ్రామపంచాయతీలలో మొక్కలు నాటడం జరుగుతున్నదని, అన్ని ప్రభుత్వ సంస్థలు,ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, స్థలం ఉన్న ప్రతి చోట మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో అక్కడక్కడ తుంపర వర్షాలు కురుస్తున్నందున దీన్ని సద్వినియోగం చేసుకొని మొక్కలు నాటాలని, జిల్లాకు కేటాయించిన మొక్కలు నాటే లక్ష్యాన్ని సాధించాలని చెప్పారు. నాటిన ప్రతి మొక్కకు నిరంతరం నీరందించాలని, ఇందుకు గ్రామపంచాయతీ ట్రాక్టర్లను వినియోగించుకోవాలని,అవసరమైతే విబిజీరామ్ జీ కింద వాచర్ ను ఏర్పాటు చేసుకోవాలని, మొక్కలకు నీరు అందించేందుకు గ్రామపంచాయతీ ట్రాక్టర్ ను వినియోగించుకోవాలని చెప్పారు. గ్రామ సర్పంచ్ వి. రమేష్, డి ఎఫ్ ఓ రాజశేఖర్, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి , జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రమేష్,ఫారెస్ట్ రేంజ్ అధికారి రవీందర్, ఉపసర్పంచ్ జే .కే .సతీష్,మాజీ జెడ్పిటిసిలు, గుమ్మల మోహన్ రెడ్డి ,వంగురు లక్ష్మయ్య, కోదండపూర్ సర్పంచ్ రాణి వెంకన్న, ఎంపీడీవో యాకూబ్, తదితరులు ఉన్నారు.

## ఘనంగా బీపీ మండల్ 109వ జయంతి.

**నల్లగొండ ఆగస్టు 25 విజయ కెరటం ప్రతినిధి**




బీపీ మండల్ 109వ జయంతి సందర్భంగా నల్లగొండ పట్టణ కేంద్రంలో విగ్రహానికి ఘనం గా బీసీ సంక్షేమ సంఘం కుల సంఘాల ఆధ్వర్యంలో పూల మాలలు వేసి నివాళులర్పించారు .బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిరియాల యాదగిరి, కార్పొరేటర్ అల్లి సుభాష్ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల పితామహుడు బీహార్ ముఖ్యమంత్రి ఉత్తమ పార్లమెంటేరియన్ బిపి మండల్ చైర్మన్గా వ్యవహరిస్తూ 42 సూత్రాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి నా గొప్ప నాయకుడు 27% రిజర్వేషన్లను సాధించిన ఘనుడు మిగతా సూత్రాలు అమలు చేసేంతవరకు బహుజనులేకమై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సాధించాలని అన్నారు .ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు. బక్కతట్ల వెంకన్న యాదవ్.పట్టణ అధ్యక్షులు బిసి పుట్టా వెంకన్న గౌడ్ . ముప్పిడి మల్లికార్జున్ యాదవ్.గజ్జి అజయ్ కుమార్ .సుంకరబోయిన శివ యాదవ్ మల్లబోయిన సతీష్ యాదవ్. పున్న వీరేశం .లకటాపురం వెంకన్న. నారా బోయిన వేణు యాదవ్ గొట్టే సైదులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు

విజయకెరటం
తెలుగు దినపత్రిక

## మానవత్వం చాటుకున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

### ఫ్లెక్సీ కడుతూ మరణించిన రాజశేఖర్‌రెడ్డి కుటుంబానికి రూ.8 లక్షల ఎఫ్‌డీ

(విజయకెరటం ప్రతినిధి -నల్గొండ) ఆగస్టు 25:



ఫ్లెక్సీలు కడుతూ విద్యుత్ షాక్‌తో మరణించిన కేసాని రాజశేఖర్‌రెడ్డి (రాజు) పార్థివ దేహాన్ని స్వగ్రామం కట్టోరి అన్నారంలో సందర్శించి, అంత్యక్రియల్లో పాల్గొని నివాళులర్పించి, మానవత్వాన్ని చాటుకున్నారు మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి. ఆయనతో పాటు శాసనమండలి సభ్యులు ఎం.సి.కోటిరెడ్డి, రాష్ట్ర పార్టీ నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి తదితరులు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మూడున్నరేళ్ల కుమారుడు, సంవత్సరం పాపను చూసి నాయకులు భావోద్వేగానికి గురయ్యారు. కన్నీరు మున్నీరవుతున్న కుటుంబ సభ్యులను తమున్నామని ధైర్యం చెప్పారు. తాము కుటుంబానికి అండగా ఉంటామని, అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ, "దురదృష్టవశాత్తు ఫ్లెక్సీ కడుతూ విద్యుత్ షాక్‌తో మరణించిన కేసాని రాజు రెడ్డి మరణం నన్ను తీవ్ర ఆవేదనకు గురిచేసిందని అన్నారు. నా ఫ్లెక్సీ కడుతూ ఒక నిండు ప్రాణం పోవడం నన్ను తీవ్రంగా కలచివేసిందని,పోయిన ప్రాణాలు తెచ్చి తిరిగి ఇవ్వలేకపోయినా, వారి కుమారుడు, పాప భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని రూ. 8 లక్షల ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి సంబంధిత పత్రాలు అందజేశాం" అని ప్రకటించారు. చెరి నాలుగు లక్షల రూపాయల చొప్పున ఎఫ్‌డీ చేసినట్లు తెలిపారు. కంచర్ల భూపాల్‌రెడ్డి పిలుపు మేరకు నల్గొండ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు రాజు భార్య భవ్యశ్రీ ఫోన్ నంబర్‌కు గూగుల్‌పే, ఫోన్‌పే ద్వారా ఆర్థిక సహాయం అందజేశారు. వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపిన భూపాల్‌రెడ్డి, భవిష్యత్తులో కూడా కుటుంబాన్ని అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్టె మల్లికార్జునరెడ్డి, నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, గోన రవీందర్‌రావు, మాజీ ఎంపీపీ కరీం పాషా, నగర పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, కనగల్ నల్గొండ మండల పార్టీ అధ్యక్షులు ఐతగోని యాదయ్య, దేప వెంకటరెడ్డి, దోటి శ్రీనివాస్, కార్పొరేటర్లు మారగోని గణేష్, బాణావత్ దీప్లా, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రామగిరి శ్రీధర్‌రావు, జొన్నలగడ్డ శేఖర్‌రెడ్డి, కడారి కృష్ణయ్య, సుంకిరెడ్డి వెంకటరెడ్డి, ఔరేసి శ్రీనివాస్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం తప్పు చేస్తే.. ప్రజలు ఎందుకు శిక్ష అనుభవించాలి?: హరీశ్ రావు


మొదటి పేజీ తరువాయి)

తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కుత్బుల్లాపూర్‌లో నిర్వహించిన 22ఏ (22ఌా) బాధితుల సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే వివేకానందతో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తప్పు చేసింది ప్రభుత్వమైతే, కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ప్రజలు ఎందుకు శిక్ష అనుభవించాలని ప్రశ్నించారు.వందలాది కాలనీల అధ్యక్షులు, వేలాది మంది బాధితులు తమ భూములను నిషేధిత 22ఏ జాబితాలో పెట్టారంటూ ఆవేదనతో ఇక్కడికి వచ్చారని హరీశ్ రావు పేర్కొన్నారు. "భూములను 22ఏలో పెట్టడం మీ వంతు.. మళ్లీ వాటిని తొలగించుకోవడానికి దరఖాస్తులు పట్టుకుని ఆఫీసుల చుట్టూ తిరగడం ప్రజల వంతా?" అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని సూటిగా నిలదీశారు. ప్రభుత్వం చేసిన తప్పును వెంటనే సవరించాల్సిన బాధ్యత మంత్రిపైనే ఉందన్నారు. లక్షలాది మంది ఆస్తులను రాత్రికి రాత్రి 22ఏ జాబితాలో చేర్చి, ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేశారని మండిపడ్డారు. 30 శాతం కమీషన్ల దురాశతోనే ఈ భూములన్నింటినీ 22ఏలో పెట్టారంటూ హరీశ్ రావు ఆరోపించారు. మంత్రి అత్యాశ ఏదో ఒకరోజు ఆయన దుఃఖానికి కారణమవుతుందని హెచ్చరించారు. ప్రభుత్వ కుట్రల వల్ల లక్షలాది మంది జీవితాలు నాశనమవుతున్నాయని... పిల్లల పెళ్లిళు ఆగిపోతున్నాయని, దవాఖాన ఖర్చుల కోసం ఆస్తులను బ్యాంకుల్లో కుదువ పెడదామంటే బ్యాంకులు సైతం తీసుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాపర్టీల విలువలు పడిపోయి, అప్పు పుట్టక, ఆస్తులు అమ్ముకోలేక బాధితులు తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలిపారు. కాబట్టి ప్రజలతో ఆన్‌లైన్ దరఖాస్తులు పెట్టించకుండా, ప్రభుత్వం వెంటనే ఈ 22ఏ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



# ఈనెల 30న నిర్వహించనున్న నీట్- పీజీ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్





నల్లగొండ ఆగస్టు 25 విజయ కెరటం ప్రతినిధి

మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు వర్షాభావ పరిస్థితులు, నీట్- పి జి పరీక్ష, పర్యాటక అభివృద్ధిపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఆగస్టు 30న నిర్వహించనున్న నీట్ – పీజీ పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నామని, పరీక్ష సజావుగా నిర్వహించేందుకు అన్ని శాఖల సహకారంతో చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ వివరించారు.ఎల్ నినో కారణంగా ఏర్పడిన వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా రైతులు కందులు, పెసలు, జొన్నలు వంటి ప్రత్యామ్నాయ పంటలు సాగు చేస్తున్నారని, పరిస్థితులకు అనుగుణంగా రైతులకు ఆరుతడి పంటలపై అవగాహన కల్పిస్తూ ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. జిల్లాలో బుద్ధవనం, నాగార్జునసాగర్ బ్యాక్‌వాటర్స్, వైజాగ్ కాలనీ, నాగార్జునకొండ, కాచిరాజుపల్లి, ఛాయా సోమేశ్వరాలయం, దేవరకొండ ఖిల్లా, చెరువు గట్టు తదితర పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని, ఆయా ప్రాంతాల ప్రత్యేకతలను గుర్తించి అవసరమైన మౌలిక వసతులను కల్పిస్తూ పర్యాటకులను ఆకర్షించే విధంగా పర్యాటక ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనపై వివరించారు.అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులు ఉన్న ప్రాంతాల్లో రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించాలని కలెక్టర్లను సూచించారు. తెలంగాణను దేశ, విదేశీ పర్యాటకులను ఆకర్షించే లా తీర్చిదిద్దాలని, 'బ్రాండ్ తెలంగాణ'ను ప్రపంచస్థాయిలో బలోపేతం చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రంలో గుర్తించిన 27 పర్యాటక ప్రాంతాల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. ప్రతి పర్యాటక ప్రాంతాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసి, ఫైవ్‌స్టార్ హోటళ్ల తరహా వసతులు,టూరిజం ఫ్యాషన్ ప్రాజెక్టులు, గా ఇతర పర్యాటక సదుపాయాలను కల్పిస్తూ పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేయాలని తెలిపారు. నీట్ – పి జి పరీక్షను ఎలాంటి అవాంతరాలు లేకుండా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా రెవిన్యూ అధికారి దశరథ, ఆర్డీవో వై .అశోక్ రెడ్డి, తహసిల్దార్ పరుశురాం, ఎన్జీ కళాశాల ప్రిన్సిపల్ ఉపేందర్ ,సంబంధిత శాఖ అధికారులు హాజరయ్యారు.



## కంగనాతో గొడవపై తాప్సీ ఫైర్.. ఆ ప్రశ్నలు ఆపితేనే వివాదం ముగుస్తుంది!

బాలీవుడ్ ఫైర్‌బ్రాండ్, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్, విలక్షణ నటి తాప్సీ మధ్య మాటల యుద్ధం గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కొంతకాలంగా వీరిద్దరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. తాజాగా ఈ వివాదంపై తాప్సీ మరోసారి స్పందించారు. అయితే ఈసారి ఆమె తన అసహనాన్ని మీడియాపై ప్రదర్శించడం గమనార్హం. తమ మధ్య గొడవ ఇంకా రగులుతూనే ఉండటానికి మీడియానే కారణమని ఆమె ఆరోపించారు.

వివరాల్లోకి వెళితే...

తాప్సీ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'గాంధారి'. మంగళవారం ముంబైలో ఈ సినిమా ట్రైలర్ లాంచ్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఓ విలేకరి, కంగనాతో ఆమెకున్న వివాదం గురించి ప్రశ్నించారు. దీనికి స్పందించిన తాప్సీ, మీడియా తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. "ఈ విషయాన్ని మీరెందుకు ముగియనివ్వరు? మా ఇద్దరినీ ఈ ప్రశ్న అడగడం ఆపినప్పుడే ఈ వివాదం ముగుస్తుంది. బహుశా ఇదంతా చూసి మీరంతా ఆనందిస్తున్నట్టున్నారు. అందుకే పదే పదే అవే ప్రశ్నలు అడుగుతున్నారు. మీరు ఇలాంటి ప్రశ్నలు అడగటం ఆపేస్తే ఈ గొడవ ఎప్పుడో ముగిసిపోయేది" అని తాప్సీ ఘాటుగా సమాధానమిచ్చారు.

ఇటీవల రాజుకున్న వివాదం

కొద్ది రోజుల క్రితం ఓ ఇంటర్వ్యూలో తాప్సీ, కంగనాతో తనకున్న సంబంధం గురించి మాట్లాడుతూ.. ఆమె మాట్లాడే తీరు ఆమె పెంపకాన్ని ప్రతిబింబిస్తుందని వ్యాఖ్యానించారు. దీనిపై కంగనా తీవ్రంగా స్పందించారు. పేరు ప్రస్తావించకుండా తాప్సీని "సస్తీ కాపీ" (చౌకబారు నకలు) అని విమర్శిస్తూ ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ పోస్ట్ పెట్టారు. "ఓ సస్తీ కాపీ తన బి-గ్రేడ్ సినిమాతో ముందుకొచ్చింది. కానీ ఎప్పటిలాగే మీడియాలో హెడ్‌లైన్ మాత్రం కంగనా రనౌత్ గురించే. నా తల్లిదండ్రులు, వారి పెంపకాన్ని అపహాస్యం చేసే స్థాయికి దిగజారింది. నా తల్లిదండ్రులలాగా ఒరిజినల్‌ను కనలేకపోయారని ఆమె తల్లిదండ్రులను నేను కూడా అడగాలనుకుంటున్నాను. ఎందుకు ఇంత చీప్ కాపీ?" అంటూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తాను రాజ్‌పుత్ జమీందార్ కుటుంబం నుంచి వచ్చినా, సొంతంగా ఎదగాలని నిర్ణయించుకున్నానని, దానికోసం తన తల్లిదండ్రులను నిందించడం దారుణమని అన్నారు. అయితే, ఆ తర్వాత కంగనా ఆ పోస్ట్‌ను డిలీట్ చేశారు. 2019లో కంగనా సోదరి రంగోలి చందేల్, తాప్సీని తొలిసారి "సస్తీ కాపీ" అని సోషల్ మీడియాలో సంబోధించడంతో వీరి మధ్య వివాదం మొదలైంది. అప్పటి నుంచి ఏదో ఒక రూపంలో ఈ మాటల యుద్ధం కొనసాగుతూనే ఉంది. తాజాగా తాప్సీ చేసిన వ్యాఖ్యలతో ఈ వివాదం మరోసారి బాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది.

Printed, Published Edited and Owned by MAKSOOD AHAMED MOHAMED,H.No. 5-8-222/1, Shams Nagar, BTS Nalgonda - 508 001 (Telangana State) Printed at Shekhar Graphics & Printers H.No. 5-12-719, BTS, NALGONDA 508 001, (Telangana State), Published From: Shekhar Graphics & Printers H.No. 5-12-719, BTS, NALGONDA - 508 001 (A.P.), Editor: MAKSOOD AHAMED MOHAMED Cell: 9908408528